నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023



బీజేపీవి ప్రగల్భాలు
కాంగ్రెస్‌వి పగటి కలలు
మోదీవి పచ్చి అబద్ధాలు
రేవంత్‌పై అవినీతి మరకలు

గులాబీ గూటికి నేతల పరుగులు
కెరటాలుగా సభలకు ప్రజలు
ప్రతిపక్షాల గుండెల్లో గుబులు
విపక్షాల కార్యాలయాల్లో ఖాళీ అవుతున్న కుర్చీలు

-నమిలకొండ నాగేశ్వరరావు

**91827 77222**
హ్యాట్రిక్ ఎలక్షన్- హ్యాట్రిక్ కేసీఆర్ కాన్సెప్ట్‌తో అసెంబ్లీ ఎన్నికల స్పెషల్ ‘తెలంగాణ జైత్రయాత్ర’కు మీ నినాదాలు పంపాల్సిన వాట్సాప్ నెంబర్ ఇదీ.. మీ పేరు పంపడం మర్చిపోకండి.

## నాడు-నేడు

• సాదా సీదా బడి ఇలా...



బడి గుడి అంటూ ఈ రెంటినీ జంట పదాలుగా చెబుతాం. అలా ఎంతో ఉన్నతంగా జనం భావించే విద్యా వ్యవస్థనూ పూర్వ ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకున్నది లేదు. శిథిలావస్థలో బడి భవనాలు, అరకొర వసతులు, అంతంత మాత్రపు చదువులతో సర్కారు బడిలో ఇంతకన్నా ఎక్కువ ఆశించలేం అన్నట్టుగా ఉండేది నాటి పరిస్థితి. ఇక్కడ సాదాసీదాగా కనిపిస్తున్నది సిద్దిపేట జిల్లా దుబ్బాకలోని అలాంటి ఒక ప్రభుత్వ పాఠశాల భవనమే.

• కార్పొరేట్‌ను తలదన్నేలా...



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సర్కారు బడుల్లో నాణ్యమైన చదువును అందించాలని సంకల్పించారు. అందులో భాగంగానే, తాను చదువుకున్న దుబ్బాక బడిని కార్పొరేట్ పాఠశాల భవనాన్ని తలదన్నేలా నిర్మింపజేశారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, విశాలమైన గదులు, కాన్ఫరెన్స్ హాళ్లు, ల్యాబ్‌ల సమాహారంగా ఉన్న దీనిలోనే జూనియర్ కాలేజీ కూడా నడుస్తున్నది. సుమారు రూ.10 కోట్లతో కట్టిన పాఠశాల భవనాన్ని చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే!

### ఫన్‌టాస్టిక్




## మా కీడు మీ మేలుకే..

*‘పూజకు వెళ్లి వచ్చారా? చెవిలో పువ్వులు ఉన్నాయి?’*

‘నేనా... పూజా..! హ్హా... హ్హా... మేం రాజకీయాల్లో దేవుళ్లను వాడుకుంటాం కానీ పెద్దగా పూజలు చేయం.’

*‘మరి చెవిలో పువ్వు?’*

‘ఎదుటి వాళ్ల చెవిలో పెట్టడానికి వాళ్లని నమ్మించాలి. అంటే ముందు మనం పువ్వు పెట్టుకోవాలి అదే ఇది.’

*‘ఎన్నికలు ఎలా ఉంటాయని అనుకుంటున్నారు?’*

‘తెలంగాణకు మేం చేసిన మేలు వల్ల మా గెలు...’

*‘ఆగండాగండి.. తెలంగాణకు మీరు మేలు చేశారా? ఒక్కటి చెప్పండి?’*

‘ఒక్కటి కాదు వరుసగా పది చెబుతాను. తెలంగాణ స్వరూపమే మార్చాము, మేలు చేశాం.’

*‘నేను అడిగింది.. గుజరాత్‌కు మీ పువ్వు పార్టీ చేసిన మేలు గురించి కాదు. తెలంగాణకు చేసిన మేలు గురించి చెప్పండి?’*

‘అదే చెబుతున్నా... తెలంగాణ పురిటి నొప్పుల్లో ఉండగానే ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపేశాం. దీనివల్ల తెలంగాణ స్వరూపం మారిందా? లేదా ?’

*‘ఇది మేలా?’*

‘ఆ ఏడు మండలాలను అభివృద్ధి చేసే బరువు తెలంగాణకు లేకుండా చేశాం కదా...’

*‘ఇంకా..?’*

‘గతంలో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు ఐటీఐఆర్ ప్రాజెక్ట్ కేటాయిస్తే, దాన్ని మేం గుజరాత్‌కు తరలించాం. లక్షన్నర మందికి ప్రత్యక్షంగా, మూడు లక్షల మందికి పరోక్షంగా ఈ ప్రాజెక్ట్ ఉపాధిని కల్పిస్తుంది. అంటే ఈ ప్రాజెక్ట్ వచ్చి ఉంటే హైదరాబాద్‌లో మరో ఐదు లక్షల మంది ఉండేవారు. ఇప్పటికే ట్రాఫిక్ జామ్. ఇంకెంత కష్టంగా ఉండేది.’

*‘ఓహో .. ఇంకా?’*

‘విశాఖకు స్టీల్ ఫ్యాక్టరీ రాకముందు పచ్చని పొలాలు, గ్రామాలతో చక్కగా ఉండేది. ఫ్యాక్టరీతో విశాఖ మహానగరంగా మారింది. పల్లెలు కనుమరుగు అయ్యాయి. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ పెడితే ఖమ్మం జిల్లా కూడా అలా అయ్యేది. ఆ ప్రమాదాన్ని మేం తప్పించి, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ అటకెక్కించాం. మేం చేసిన ఈ మేలును మా వాళ్లు సరిగా ప్రచారం చేయడం లేదు. అంతే...’

*‘ఇంతేనా?’*

‘ఇంతేనా... ఇంకా చాలా ఉంది. శాసన సభ్యులను కొని వాళ్లకు మేలు చేయాలని చూస్తే సీసీ కెమెరాల్లో బంధించి నష్టం చేశారు. శాసనసభ్యులు సంపన్నులు కావద్దా? అలానే ఉండాలా?’

*‘నిజమే... ఇంతకీ, మీ పార్టీ నినాదం...’*

‘రండి చెవిలో పూలు పెడతాం...’

‘దక్షిణాది వాళ్లు చదువుకున్న వాళ్లు. మా పూలు అక్కడ పూయవు... అని మీ పార్టీ నాయకులే చెప్పినట్టు ఉన్నారు ...’

‘అవును ఈ చదువుకున్న వాళ్లతో అదే సమస్య. మా వాట్స్ ఆప్ యూనివర్సిటీ వార్తలు నమ్మరు. చెవిలో పూవులు పెట్టించుకోరు.’

■ మురళి

# అంబర్‌పేటను ఆగం పట్టించిండు

కాలేరుతో నియోజకవర్గానికి కొత్త కళ

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి అంబర్‌పేట నియోజకవర్గం రాజకీయ జీవితాన్ని ప్రసాదించింది. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించింది. తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన అంబర్‌పేట అభివృద్ధికి కిషన్‌రెడ్డి చేసింది శూన్యం. ప్రజలను ట్రాఫిక్ చిక్కులు, ముంపు సమస్యల్లోకి నెట్టేసి అన్నం పెట్టినోళ్లకు సున్నం పెట్టినంత పనిచేశారు. ఇక్కడి నుంచి పోటీ చేయడానికే జంకుతున్నారు.**

### మూడుసార్లు గెలిపించిన ప్రజలను ముంచిన కిషన్‌రెడ్డి

ట్రాఫిక్, ముంపు సమస్యల్లో నెట్టిన ఘనుడు • బీఆర్‌ఎస్‌ను గెలిపించిన తర్వాతనే తీరుతున్న ప్రజల కష్టాలు

**కిషన్‌రెడ్డిని నమ్ముకుంటే తమ కష్టాలు తీరవని భావించిన అంబర్‌పేట ప్రజలు గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించారు. తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కాలేరు నిజం చేసి చూపించారు. ఐదేండ్లలోనే అబ్బురపడే రీతిలో అభివృద్ధి పనులు చేయించారు. అంబర్‌పేటకు కొత్త కళను తీసుకువచ్చారు.**

అంబర్‌పేట నియోజకవర్గం గతంలో హిమాయత్‌నగర్‌లో కలిసి ఉండేది. ఇక్కడి నుంచి 2004లో, అంబర్‌పేట నియోజకవర్గంగా ఏర్పడ్డ తర్వాత 2009, 2014లో కిషన్‌రెడ్డి ఇక్కడి నుంచి విజయం సాధించారు. ఇప్పుడు ఆయన ఎంపీగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోకే అంబర్‌పేట కూడా వస్తుంది. అంటే, ఇక్కడి ప్రజలు ఆయనకు నాలుగుసార్లు ఓట్లేసి గెలిపించారు. ప్రజల ఓట్లతో కిషన్‌రెడ్డి రాజకీయంగా ఎదిగారు. కానీ, ఆయనకు ఓట్లేసిన ప్రజలకు మాత్రం ఒరిగిందేమీ లేదు. అంబర్‌పేటలో ఆయన చేసిన అభివృద్ధి అంతా కరోనా సమయంలో కుర్‌కురే ప్యాకెట్లు పంచినంత గొప్పవే. ఆయన పనితనానికి ఉదాహరణ ఆరేండ్లుగా అతీగతీ లేని అంబర్‌పేట ఫ్లై ఓవర్. ఇది కేంద్రం నిర్మిస్తున్న ఫ్లై ఓవర్. ప్రస్తుతం కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన నియోజకవర్గంలో జరుగుతున్న పనిని కూడా సకాలంలో పూర్తి చేయించలేదు.

2018 ఎన్నికల్లో ప్రజలు కిషన్‌రెడ్డిని ఓడించి కాలేరు వెంకటేశ్‌ను గెలిపించిన తర్వాత ఐదేండ్లలోనే రూ.441 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. తాగునీటి సమస్య పరిష్కారమైంది. ప్రజల కష్టాలు తీరుతున్నాయి.





### ఇదీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి

| బస్తీల అభివృద్ధి | సీఆర్‌ఎంపీ రోడ్లు | ముంపు పరిష్కారం | రోడ్డు విస్తరణ | బ్రిడ్జిల నిర్మాణం | డ్రైనేజీ నిర్మాణం |
|---|---|---|---|---|---|
| రూ.130 కోట్లు | రూ.100 కోట్లు | రూ.60 కోట్లు | రూ.60 కోట్లు | రూ.42 కోట్లు | రూ.56 కోట్లు |

#### ముంపు ముప్పు తప్పింది

**గతంలో** వరదలొచ్చినప్పుడు ఇక్కడి ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ జీవించే పరిస్థితి ఉండేది. ఈ పరిస్థితిని మార్చారు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్. ఫీవర్ హాస్పిటల్ ఎదురుగా రిటెయినింగ్ వాల్ నిర్మించారు. మోహినీచెరువు, పటేల్ నగర్, ప్రేమ్‌నగర్, బాపునగర్ ప్రాంతాల్లో నాలా పనులు చేపట్టారు. వర్షాలు పడ్డప్పుడు వాటర్ లాగింగ్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. ఓయూ నుంచి బర్కత్‌పుర -వైఎంసీఏ వరకు రోడ్లను సుందరీకరణ చేశారు. మహేశ్వరీ పరమేశ్వరీ థియేటర్ నుంచి కాచిగూడ రైల్వే స్టేషన్ వరకు, ఫీవర్ హాస్పిటల్ నుంచి తిలక్ నగర్ వరకు, ఓయూ చౌరస్తా నుంచి ఛే నంబర్ వరకు, శ్రీరమణ థియేటర్ నుంచి అలీ కేఫ్ మీదుగా గోల్నాక వరకు సీఆర్‌ఎంపీ రోడ్లను నిర్మించారు.

మారిన అంబర్‌పేట ముఖచిత్రం

**ఇక్కడి** కాలనీలు, బస్తీల్లో 784 అభివృద్ధి పనులను చేపట్టారు. కొత్త సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, వీడీసీసీ రోడ్లను వేయించారు. డ్రైనేజీ, పైప్‌లైన్ పనులు చేయించారు. రూ.20 కోట్లతో థీమ్ పార్కులను అభివృద్ధి చేశారు. అంబర్‌పేట నుంచి నాగోల్‌కు సులువుగా వెళ్లేలా అలీకేఫ్ చౌరస్తా మీదుగా 120 ఫీట్ల రోడ్డును అభివృద్ధి చేశారు. మిషన్ కాకతీయలో భాగంగా మోహిని చెరువును సుందరీకరించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ముసారాంబాగ్ బ్రిడ్జి వద్ద రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య తలెత్తేది. ఈ సమస్యను పరిష్కరించేందుకు బ్రిడ్జి నిర్మాణ పనులను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. చాదర్‌ఘాట్ దగ్గర మరో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు. ముస్లిం శ్మశానవాటిక కోసం కోట్లాది రూపాయల విలువజేసే స్థలాన్ని అప్పగించారు. ఇలా అనేక అభివృద్ధి పనులతో ఐదేండ్లలోనే అంబర్‌పేట రూపురేఖలు మార్చేశారు వెంకటేశ్. ఈ ఎన్నికల్లో మరోసారి పోటీ చేస్తున్నారు.

### ఫన్నీ పంచ్

## బీఆర్‌ఎస్ ‘బ్యాండ్ బాజా’

సోషల్ మీడియాలో దండోరా దుమ్మురేపుతున్న రీల్స్



డప్పు కొట్టి దండోరా వేయడం ఒకప్పటి ట్రెండ్.. డప్పు కొట్టి.. డైలాగ్ చెప్పి.. దరువేసి.. దండోరా వేయడం ఇప్పుడు బీఆర్‌ఎస్ ఫాలో అవుతున్న నయాట్రెండ్. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ముందంజలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రచార హోరులో బ్యాండ్ బజాయిస్తున్నది. ఆకట్టుకునే స్లోగన్స్, పంచ్ డైలాగ్‌లు, రీల్స్‌తో రఫ్ఫాడిస్తున్నది. పోస్టులనే పోస్టర్లుగా.. సోషల్ మీడియా వాల్స్‌నే గోడరాతలుగా నయాట్రెండ్‌ను సృష్టించింది. పార్టీ అభ్యర్థులు చేస్తున్న సోషల్ మీడియా రీల్స్ ఇప్పుడు కోట్లాది ప్రజలకు చేరువవుతున్నాయి. విస్తృతంగా ప్రచారమవుతున్నాయి. బీఆర్‌ఎస్ అభ్యర్థుల రీల్స్ డైలాగ్‌ల పంచ్‌లు ఇలా...

- ‘మన అన్నని ప్రేమిస్తారు మహబూబ్‌నగర్ క్రౌడు.. డెవలప్‌మెంట్ ఆగొద్దంటే మళ్లీ రావాలి మా అన్న శ్రీనివాస్‌గౌడు’
- ‘మన కండ్ల ముందు ఎదిగింది కరీంనగరు.. దానికి కారణం మన అన్న గంగుల కమలాకరు’
- ‘మా అన్న నిలవడుతున్నది మేడ్చల్.. అపోజిషన్ పార్టీ చల్ చల్ చల్’
- ‘బాల్కొండల ఎగురబోతున్నది గులాబీ జెండా.. మన ప్రశాంతన్న మన అందరికి అండాదండా’
- ‘కాంగ్రెస్ బీజేపోల్లవి ఇక్కడ నడువై నకరాల్.. ఎందుకంటే రెడ్యానాయక్‌రా గెలిచేది డోర్నకల్’
- ‘అపోజిషన్ పార్టీ వాళ్లకు సారీ.. గణేశన్ననే గెలువబోతుండు మూడోసారి’
- ‘మరిచిపోదామా.. సాయన్నజేసిన సాయం. కంటోన్మెంట్‌ల లాస్యమ్మ విజయం ఖాయం’
- ‘కాంగ్రెసోళ్లు చెబుతున్నరు చేయలేని గ్యారెంటీలు సిక్సు.. వికారాబాద్‌ల ఆనంద్ అన్న మళ్లీ గెలుసుడు ఫిక్సు’
- ‘హామీలు తీర్చడంలో కేసీఆర్ చేయడు లేటు.. ఆర్మూర్‌లో మా టైగర్ జీవనన్నదే సీటు’

... కొంటు మల్లేశం

ద లీడర్..

# కష్టాలు తీరుస్తూ.. కన్నీళ్లు తుడుస్తూ..

అందరికీ అండగా కోరుకంటి చందర్
కార్మిక బిడ్డగా కష్టాలు తెలిసినవాడు..
విజయ ఫౌండేషన్ ద్వారా సేవ చేస్తుండు..



గోలివాడలోని రాజమ్మకు ఇల్లు కట్టించి అందజేస్తున్న కోరుకంటి చందర్

**“ మానవుడిలోనే మాధవుణ్ని దర్శించాలని, నిరాశ్రయులు, అభాగ్యులు, వృద్ధులకు సేవచేయాలని అంటారాయన. అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ మానవత్వానికి నిజమైన చిరునామాగా నిలుస్తున్నారు. పేదల కష్టాలు తీరుస్తూ.. కన్నీళ్లు తుడుస్తూ.. అండగా ఉంటున్నారు. కార్మికవాడలో పుట్టి పెరిగిన పేదింటి బిడ్డ.. గులాబీ జెండాను గుండెల నిండా హత్తుకొని.. ప్రజాసేవ చేస్తున్నారు.. ఆయనే కోరుకంటి చందర్.**

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కార్మికవాడలో పుట్టి పెరిగారు. తండ్రి సింగరేణి ఉద్యోగి కావడంతో కార్మికవాడల్లోని కష్టాలు తెలిసిన వ్యక్తిగా రాజకీయాల్లో రాణిస్తున్నారు. కేబుల్ ఆపరేటర్ నుంచి కౌన్సిలర్‌గా.. ఆ తర్వాత ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

#### పేదలకు గూడు.. చందర్ తోడు..

ప్రజాప్రతినిధిగానే కాకుండా, సేవాకార్యక్రమాల్లో ముందుంటారు చందర్. రాజకీయంగా ఆయన కల సాకారమయ్యే నాటికి అర్ధాంగి విజయ మరణించింది. ఆమె స్మారకంగా కోరుకంటి విజయ చారిటబుల్ ట్రస్టును ఏర్పాటు చేశారు. ట్రస్టు ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. విజయమ్మ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డల వివాహాలకు పుస్తమట్టెలు అందజేస్తున్నారు. సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజులను పురస్కరించుకొని నియోజకవర్గంలో ఇండ్లు లేని పేదలను చేరదీసి ‘గిఫ్ట్ ఏ స్మైల్’లో భాగంగా ఇండ్లను కట్టించారు. రామగుండం నియోజకవర్గంలో ఆరుగురు పేద కుటుంబాలకు ఇండ్లు కట్టించి ఉదారతను చాటుకున్నారు. ‘పేదలకు గూడు.. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తోడు’ అనే నినాదంతో ముందుకు సాగుతున్నారు. గోదావరిఖని చౌరస్తాలో ఓ అనాథ వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతున్నదని తెలిసి ఎమ్మెల్యే తన వాహనంలో తీసుకెళ్లి ఆసుపత్రిలో చేర్చారు. ఓ వృద్ధురాలు చెత్తకుప్పలో ఉన్నదన్న విషయాన్ని తెలుసున్న ఆయన స్వయంగా నైట్‌షెల్టర్‌కు తరలించారు. అనాథగా ఉన్న మరో మహిళను అక్కున చేర్చుకున్నారు. ప్రతి పేదవాడి కష్టాలు తీరుస్తూ.. కన్నీళ్లు తుడుస్తున్నారు.



రామగుండంలో మహ్మద్ సలీం కుటుంబానికి ఇచ్చిన ఇల్లు

#### అండగా సింగరేణి కార్మికులు..

**రామగుండం** అసెంబ్లీ సెగ్మెంట్ పారిశ్రామిక ప్రాంతం. అత్యధికంగా సింగరేణి కార్మికులుంటారు. తెలంగాణవాదానికి వెన్నెముకగా ఉన్న కార్మికులు ఉద్యమాన్ని ఉగ్రరూతలూగించారు. బొగ్గుబావుల్లో అగ్గిబరాటా వెలిగించారు. ఇక్కడి నుంచి ఉద్యమ నాయకుడిగా ఎదిగిన చందర్ తన సతీమణి కోరుకంటి విజయతో కలిసి బీఆర్‌ఎస్ పార్టీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. తొలుత రామగుండం కార్పొరేషన్‌లో కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2009 నుంచి ఎమ్మెల్యేగా పోటీకి దిగినా, 2018లో ఆయన కల సాకారమైంది. మళ్లీ ఇప్పుడు ప్రజా ఆశీర్వాదాన్ని కోరుతూ చందర్ బరిలో ఉన్నారు.